జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, మార్చి 18, 2026 పేజీలు: 8







కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి రూ.18.25 కోట్ల

## నిధులు మంజూరు

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




4 లో

అధికారుల కళ్ల ముందే

# మట్టి మాఫియా రాజ్యం!

-ఇప్పలపల్లిలో అనుమతుల్లేకుండానే తవ్వకాలు

- జెసిబీలు, టిప్పర్ల హవా





**మహబూబ్‌నగర్, మార్చి 17 ( ప్రజా జ్యోతి )** మహబూబ్‌నగర్ రూరల్ మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో మట్టి మాఫియా దందా రోజు రోజుకు మరింత బహిరంగంగా సాగుతూ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. అధికారుల అండదండలతోనే ఈ అక్రమ తవ్వకాలు నిర్భయంగా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకుని జెసిబీలు, టిప్పర్లతో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ఎలాంటి విరామం లేకుండా ఈ కార్యకలాపాలు సాగుతుండటం గమనార్హం. స్థానికుల సమాచారం -మిగతా 2లో..



మామిడి రైతుల పాలిట శాపంగా మారిన

# తెగుళ్లు

తీపి పాలాలు పండించే కొల్లాపూర్ మామిడి రైతులతో నాలుగేళ్లగా చేదు ఫలాలు ఎదురవుతున్నాయి కాయలతో నిండుగా కనిపించాల్సిన మామిడి చెట్లు వాడిపోయిన పూతలతో దర్శనమిస్తున్నాయి 2 లో



కొల్లాపూర్ మార్చి 17 ప్రజా జ్యోతి
దేశంలోనే కొల్లాపూర్ మామిడి కి ప్రతిఏటా ఫుల్ డిమాండ్ ఉంటుంది కానీ ఇక్కడ సారవంతమైన నేలలో పండే మామిడి పళ్ళు కాయలు అమృతం వంటి శ్రేష్టమైన రంగు వాసనతో ప్రత్యేక గుర్తింపు కొల్లాపూర్ మామిడిపండ్లకు ఉంటుంది, సీజన్ లోనే అన్ని ప్రాంతాలలో అంటే ముందే ఇక్కడ మామిడి దిగుబడి ఎక్కువ జరుగుతుంది దీంతో మార్కెట్లకు మొట్టమొదటి దిశగా చేరుకునే మామిడి పండ్లు అన్ని ప్రాంతంలో నుంచి ముందుగా మొట్టమొదటిసారిగా ఉండేది. కొల్లాపూర్ లో 35వేల ఎకరాలలో మామిడి పంట సాగు ఉంటుంది కొల్లాపూర్లో

మధ్యాహ్న భోజన మెనును వంద శాతం

# అమలు చేయాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.




2 లో

# మధ్యాహ్న భోజన మోనును వంద శాతం అమలు చేయాలి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ శాఖల వసతి గృహాలలో మధ్యాహ్న భోజన పథకం మోను ను కచ్చితంగా వంద శాతం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనానికి వినియోగించే బియ్యం, ఇతర వంట సరకులు పూర్తి స్థాయిలో నాణ్యతతో కూడినవి వినియోగించాలన్నారు. జిల్లా అధికారులతో తీసుకుంటున్న తొలి సమావేశం విద్య పైనే అని.. విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజనం మరియు డైట్ ప్లాన్ అమలుపై కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి మంగళ వారం సాయంత్రం ఆయన జిల్లా అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 17 నుంచి 21 లోపు వారికి నోడల్ అధికారులు/మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్ ల పర్యవేక్షణ చేసి, విజిట్ రిపోర్ట్ ను తప్పనిసరిగా గూగుల్ ఫార్మ్ లో నివేదిక పంపించాలని సూచించారు. దీనిని అత్యంత ప్రాధాన్యతగా భావించి కేటాయించిన గడువులోపు విజిట్ లను పూర్తి చేయాలన్నారు. ఇకపై మండలానికి ఒక తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఎస్. ఐ తో కూడిన అధికారుల బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు, ఆ కమిటీ వారం లో రెండుసార్లు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి అక్కడి మౌలిక వసతి సదుపాయాలతో పాటు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఆయా పాఠశాలలు,వసతి గృహాల విద్యార్థులతో కలిసి వారంలో కచ్చితంగా రెండుసార్లు మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత, రుచిని పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో కొన్ని పాఠశాలలకు ప్రహరీలు సరిగ్గా లేవని, అసాంఘిక కార్య కలాపాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రహరీలు లేని పాఠశాలల జాబితా తయారు చేసి ఇవ్వాలన్నారు. వసతి గృహాల లోపలికి ఎవ్వరిని అనుమతించరాదని మరీ ముఖ్యంగా బాలికల వసతి గృహాల లోపలికి ఎవ్వరిని అనుమతించ వద్దని తేల్చి చెప్పారు. అవసరమైతే బాలికల వసతి గృహాల బయట లోపలికి వెళ్లడానికి ఎవరికి అనుమతి లేదనే ప్లెక్సీలు పెట్టాలని ఆయన తెలిపారు. ఈ విషయంలో ప్రోటోకాల్ తప్పని సరిగా పాటించాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. ఆర్ బీ ఎస్ కే బృందాలు క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఎక్కడెక్కడ శిబిరాలు నిర్వహించారో నివేదిక తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న పదో తరగతి పరీక్షలను సజావుగా కొనసాగించాలని, పరీక్షా కేంద్రాల లోపలికి ఇన్విజిలేటర్లు ఎవ్వరూ సెల్ ఫోన్లు తీసుకు వెళ్లరాదని, కేంద్రాల్లోకి సెల్ ఫోన్ల అనుమతి లేదన్నారు. అనంతరం ఆయన పలువురు ఎంపీడీవోలు, హెచ్ డబ్ల్యుఓలు, ఎంఈవోలు, ఎంపివో లతో వారి వారి పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థుల సంఖ్య, అవసరమైన వసతులు, ఇతర సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డీఈఓ గోవింద రాజులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ/ ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ. రషీద్, పౌర సరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, జీసీడీవో సంగీత, ఏ ఎం వో విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతుల పాలిట శాపంగా మారిన తెగుళ్లు

సుమారు 13 వేలకు పైగా రైతులు మీ మామిడి పంటను నమ్ముకుని జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు. పల్లె రకాలు నూజివీడు బంగినపల్లి బెనిష రసాలు తోతబారి మాల్ గుబ రాణి పసంద్ తదితర రకాల మామిడికాయ పండ్లను కొల్లాపూర్ నియోజక వర్గంలో రైతులు పండిస్తారు,అనంతరం

నాలుగేళ్లుగా వదలని నల్లతామర తెగులు గడిచిన నాలుగేళ్లు గా కొల్లాపూర్ మామిడి రైతులను కష్టాలు వెంటాడుతున్నాయి నల్లతామర తేనేమంచు బుడిద తెగుళ్ల మామిడి పూతను పట్టిపీడిస్తున్నాయి. దీనికి తోడు వాతావరణ పరిస్థితులు సైతం అనుకూలించడం లేదు పూత కాత లేక దిగుబడులు సగానికి పైగా పడిపోయాయి చూస్తే పచ్చగా తెల్లని పూతతో కనిపిస్తున్నతోటలు.

కాయలేలేకవెలవెలబోతున్నాయి. ఈ సమయానికి కాయలతో మార్కెట్ కు తరలాల్సిన ప్రాంతం నిర్మానుష్యంగా మారింది ఎన్నిరకాల మందులు వాడినా తెగుళ్లు నియంత్రణలోకి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ఒక ఎకరం మామిడితోట ఉంటే లక్షాధికారిగా జీవించే రైతులు ఇప్పుడు ఎన్ని ఎకరాలు ఉన్నా ఆశించిన స్థాయిలో దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోతున్నారు ఒక్కో ఎకరాకు సుమారుగా రూ.లక్ష వరకు ఖర్చు చేసి ఏడాదంత కష్ఠపడితే వాతావరణం తెగుళ్ల కారణంగా అప్పుల పాలయ్యే పరిస్థితులు వచ్చాయనివాపోతున్నారుఇక కాస్తో కూస్తో వచ్చిన మామిడి పిందెలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు తెగుళ్ల నుంచి రక్షణగా ఉద్యానవన శాఖ అందజేస్తున్న కవర్లను మామిడి కాయలకు కడుతున్నారు

ఒక ఎకరం మామిడితోట ఉంటే లక్షాధికారిగా జీవించే రైతులు ఇప్పుడు ఎన్ని ఎకరాలు ఉన్నా ఆశించిన స్థాయిలో దిగుబడి రాక ఆర్థికంగా

ఏడాదంత కష్ఠపడితే వాతావరణం, తెగుళ్ల కారణంగా అప్పుల పాలయ్యే పరిస్థితులు వచ్చాయని వాపోతున్నారు ఇక కాస్తో కూస్తో వచ్చిన మామిడి పిందెలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు తెగుళ్ల నుంచి రక్షణగా ఉద్యానవన శాఖ అందజేస్తున్న కవర్లను మామిడి కాయలకు కడుతున్నారు.ఏడాది మొత్తం కష్టపడితే మూడు నెలల పాటు వచ్చే మామిడి దిగుబడి అమ్ముకునేందుకు అష్టకష్టాలుపడుతున్నారు. కొల్లాపూర్ లో స్థానికంగా మామిడి మార్కెట్ ఏర్పాటుచేయకపోవడంతో రైతులు పట్నం బాట పడుతున్నారు కోల్డ్ స్టోరేజీ, గ్రేడింగ్, ప్యాకింగ్ వసతులు కల్పిస్తామన్న ప్రభుత్వాల హామీలు అమలు కావడం లేదు దీంతో దళారులు వ్యాపారుల మోసాలకు మామిడి రైతులు బలవుతున్నారు.కొల్లాపూర్ ప్రాంతంలోని మామిడి చెట్లను ప్రధానంగా నల్లతామర తెగుళు పీడిస్తోంది ఏడాది మొత్తం కష్టపడితే మూడు నెలల పాటు వచ్చే మామిడి దిగుబడి అమ్ముకునేందుకు అష్టకష్టాలుపడుతున్నారు. కొల్లాపూర్ లో స్థానికంగా మామిడి మార్కెట్ ఏర్పాటుచేయకపోవడంతో రైతులు పట్నం బాట పడుతున్నారు కోల్డ్ స్టోరేజీ, గ్రేడింగ్, ప్యాకింగ్ వసతులు కల్పిస్తామన్న ప్రభుత్వాల హామీలు అమలు కావడం లేదు దీంతో దళారులు వ్యాపారుల మోసాలకు మామిడి రైతులు బలవుతున్నారు.కొల్లాపూర్ ప్రాంతంలోని మామిడి చెట్లను ప్రధానంగా నల్లతామర తెగుళు పీడిస్తోంది.కీలకమైన దశలో ఈ మహమ్మారి మామిడి పూతను ఎదగనివ్వకుండా చేస్తోందని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు ఎన్ని రకాల కెమికల్స్ ఉపయోగించిన నల్లతామర తెగుళును నియంత్రించలేకపోతున్నామని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు దీని నియంత్రణ కోసం సైంటిస్టులు అధికారులు సర్వే చేశారని చెప్పారు.ఏది ఏమైనా ఈ ఏడాది సైతం కొల్లాపూర్ మామిడి రైతులకు కలిసిరాలేదుకీలకమైన దశలో ఈ మహమ్మారి మామిడి పూతను ఎదగనివ్వకుండా చేస్తోందని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు ఎన్ని రకాల కెమికల్స్ ఉపయోగించిన నల్లతామర తెగుళును నియంత్రించలేకపోతున్నామని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు దీని నియంత్రణ కోసం సైంటిస్టులు అధికారులు సర్వే చేశారని చెప్పారుఏది ఏమైనా ఈ ఏడాది సైతం కొల్లాపూర్ మామిడి రైతులకు కలిసిరాలేదు.





# అధికారుల కళ్ల ముందే మట్టి మాఫియా రాజ్యం!

ప్రకారం మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు లేకుండానే రోజుకు కనీసం నాలుగు భారత్ బెంజ్ టిప్పర్లతో మట్టి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. "అనుమతులు అవసరం లేదు" అన్నట్టుగా బహిరంగంగానే చట్టాన్ని ఎగతాళి చేస్తూ దందా కొనసాగుతుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇటీవల ఒక్క రోజులోనే సుమారు 20 టిప్పర్ల మట్టి అక్రమంగా తరలించిన ఘటన వెలుగులోకి రావడం మాఫియా దూకుడుకు నిదర్శనం. టి. ఎస్ 36 టి 4378 నంబర్ గల భారత్ బెంజ్ టిప్పర్ తో సహా పలు వాహనాలు నిరంతరం ఈ రవాణాలో పాల్గొంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల వ్యవసాయ భూములు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. పంటలకు అనువైన నేల పూర్తిగా తొలగిపోవడంతో రైతులు నష్టపోతుండగా, భూములు లోతుగా మారి భవిష్యత్తులో సాగుకు పనికిరాని పరిస్థితి ఏర్పడే ప్రమాదం నెలకొంది. భారీ గుంతలు ఏర్పడి ప్రజల ప్రాణ భద్రతకే ముప్పుగా మారుతున్నాయి. ఇక గ్రామంలో దుమ్ము కాలుష్యం తీవ్రంగా పెరిగిపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలు, దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి స్థాయిలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం అనేక అనుమానాలకు తావిస్తోంది. పగటి పూటనే బహిరంగంగా జెసిబీలు పని చేయడం, టిప్పర్లు వరుసగా మట్టి తరలించడం చూస్తున్న ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

# వచ్చేనెల 20 నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ తెలకపల్లి మండల కేంద్రంలో వివిధ లబ్ధిదారులకు చెందిన నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం పరిశీలించారు. వివిధ లబ్ధిదారుల గృహ నిర్మాణ పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, వచ్చేనెల 20వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా గృహ ప్రవేశాల నాటికి పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన, సురక్షితమైన గృహాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని తెలిపారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ, ప్రతి ఇల్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఇనుము వంటి సామగ్రి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పనులు ఎక్కడా నిలిచిపోకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ గృహ నిర్మాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి, నిర్దేశిత గడువులోపు పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. స్థాయిల వారీగా జరిగిన నిర్మాణ పనులకు బిల్లులను మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఒకే రోజు ఆరు సాధారణ డెలివరీస్

**ఐజ (ప్రజా జ్యోతి) మార్చి 17**

మంగళవారం ఒకే రోజు ఆరు సాధారణ కాన్పులు

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ జి.చంద్రకళ నేతృత్వంలో ఒకే రోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఆరు సాధారణ కాన్పులను చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డి.ఎం.హెచ్.ఓ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీలకు 99 శాతం నార్మల్ డెలివరీలు చేయాలి మిగిలిన 1% జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలనే తెలిపారు ఉన్నతాధికారుల సలహాల సూచనలను మేరకే సాధారణ కాన్పులు చేయడం సాధ్యమైందని అన్నారు.ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సిబ్బంది ఆమెను అభినందించారు.ఈ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున నార్మల్ డెలివరీలు మా సిబ్బంది చేస్తున్నారు. జిల్లాలోనే ఎన్నోసార్లు ముందుండి అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు,ఐజ మున్సిపల్ చైర్మన్ సీ.ఎం. సురేష్



**అలంపూర్ డివిజన్ ఐజ మండలం (ప్రజా జ్యోతి) మార్చి 17:**

అయిజ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు కుమారుడు కె.రాజ్ గోపాల్ గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతి చెందాడు అట్టి విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ప్రార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బసు హనుమంతు నాయుడు, ఐజ మున్సిపల్ చైర్మన్ సీ.ఎం.సురేష్ ఈ కార్యక్రమంలో కురువ పల్లయ్య,రాము నాయుడు,కురవ పల్లయ్య,మద్దిలేటి, మల్లికార్జున,నరసప్ప,లక్ష్మణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగింపే ప్రజలకు జీవనాధారం.

**సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి**

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, కూలీలకు 200 రోజులు పని కల్పించాలని కేంద్ర బిజెపి విధానాలపై మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వికసిత్ భారత్, గ్యారంటీ ఫర్యోజన, విద్యుత్తు చట్టం,వి బి జి రామ్ జి అనే బిల్లును తీసుకొచ్చిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో మంద బలంతో, అఖిలపక్ష రాజకీయ పార్టీలతో ఏమాత్రం చర్చలు, సంప్రదింపులు లేకుండా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి ప్రజాస్వామిక విధానాలకు పాల్పడిందని విమర్శించారు. ఉపాధి హామీ ఇకపై చట్టంగా ఉండబోదని,అది కేవలం ఒక పథకంగా మాత్రమే ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో యంత్రాలను ఉపయోగించేవారు కాదని కేవలం మానవ శ్రమ మాత్రమే ఉండేదని, కానీ వీబిజిరాంజీ బిల్లులో ఉపాధిలో యంత్రాలు,యంత్ర పరికరాలను వినియోగించుకోవచ్చు అని చట్టం చేశారని, దీనివల్ల కూలీలకు పని దినాలలో కోతలు పెరుగుతాయని, ధనవంతులకు లాభాలు పెరుగుతాయని తెలిపారు.దేశంలో గ్రామీణ కూలీల ఉపాధిని దెబ్బతీయడానికి,సంక్షేమం నుండి తన బాధ్యతను తప్పించుకోవడానికి ప్రభుత్వం ఈ విధంగా చేసిందన్నారు.ఉపాధి హామీ పథకాన్ని చట్ట రూపంలో కాకుండా సంక్షేమ పథక రూపంలో అమలు చేయడం వల్ల ప్రజల ఉపాధికి హామీ ఉండబోదని నిధుల సంఖ్యను సైతం




తగ్గించారని తెలిపారు. ఉపాధి హామీకి మూడు లక్షల కోట్లు అవసరం ఉండగా కేవలం 90 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఒకవైపు కూలీలకు కేటాయింపులలో కోతలు పెడుతూ మరోవైపు కూలీలకు పని దినాలు పెంచామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి,విబిజి రామ్ జీ బిల్లు రద్దుచేసి, కూలీలకు పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అర్హులైన వారందరికీ పింఛన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణయ్య, మండల నాయకులు గోపాల్ దిన్నె గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, సిపిఎం మండల నాయకులు ఆశన్న ,నక్క ఈశ్వర్,వి కృష్ణయ్య,బాలగౌడు,సిహెచ్ వెంకటయ్య, మంజుల, నిరంజన్, తిరుపతయ్య, రంగస్వామి, వెంకటేష్ గౌడ్, నవీన్,రాముడు,వెంకటమ్మ, బుచ్చమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై నరేష్ కుమార్ కు సన్మానం



**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నరేష్ కుమార్ ను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ ఎస్సై నరేష్ కుమార్ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని కోరారు మండలంలో శాంతి భద్రత పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కృష్ణయ్య మండల నాయకులు వి కృష్ణయ్య బాల గౌడ్ ఈశ్వర్ నిరంజన్ ఆశన్న ఉపసర్పంచ్ వెంకటస్వామి రంగస్వామి రాములు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## మల్దకల్ లో పశువుల సంత ప్రారంభం.

**మల్దకల్ మార్చి17( ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా రైతు సంబరాల ఆవరణలో మంగళ వారం పశువుల సంత ప్రారంభ మైంది.సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ పశువుల సంతను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ప్రతి మంగళవారం పశువులు, మేకలు,గొర్రెలు సంత జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ప్రతి శనివారం గ్రామంలో కూరగాయల సంత యధావిధిగా జరుగుతుందని పశువులు,గొర్రెల సంత లేనందున ఇక్కడ ఏర్పాటు చేసినట్లు రైతులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వచ్చిన రైతులకు శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.సంత ప్రారంభం రోజున అధిక సంఖ్యలో రైతులు తమ ఎద్దులను,గొర్రెలు,మేకలను విక్రయించడానికి తీసుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డమీది సత్యమ్మ ఆంజనేయులు,ఈవో మాబి,వార్డు మెంబర్లు, రవిచారి,పట్వారి అనిల్, గ్రామస్తులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# బీమా ఫేజ్-1 కాలువ పూడిక తీత పనులకు శ్రీకారం

## రైతుల సాగునీటి సమస్యలకు పరిష్కారం దిశగా గ్రామాలలో సర్పంచుల అడుగులు

**కొల్లాపూర్ మార్చి 17 ప్రజా జ్యోతి**

శ్రీరంగాపూర్ నుండి రామాపురం వరకు బీమా కాలువ ఫేజ్-1 పరిధిలో సంగినేనిపల్లి,తూముకుంట, సంపత్రావ్ పల్లి,నగర్లబండ తండా,బొల్లారం,కొండూరు గ్రామాల పంట పొలాలకు సాగునీరు అందించే కాలువ శుద్ధి పనులు నేడు తడకలి తండా గ్రామ శివారులోని కాలువ దగ్గర తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారి ఆదేశాల మేరకు బొల్లారం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి కొండూరు గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ గ్రామ పెద్దలు పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు.గత నాలుగు రోజుల క్రితం నాగర్ల బండ తండ సమీపంలోని బిడ్జి కాలువ ను సందర్శించిన విషయం విధితమే ఈ సందర్భంగా జూపల్లి గారి దృష్టికి బొల్లారం,కొండూరు గ్రామాల నాయకులు సుదర్శన్ రెడ్డి,నల్లపోతుల గోపాల్ లు కాలువలో జమ్ము,మట్టి,చెట్లు





పేరుకుపోయి సాగునీరు రావడంలేదని విన్నవించిన నేపథ్యంలో దాదాపు 7 కిలోమీటర్ల మేర ఉన్న ఈ కాలువ పూడికతీత పనులను నేడు ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పూడిక తీయకపోవడంతో సుమారు 6,500 ఎకరాలకు సాగునీరు అందకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాలువలో పేరుకుపోయిన జమ్మూ మట్టి కంప చెట్లను తొలగింపు పనులను వేగవంతం చేశారు,దీని ద్వారా రైతులు వారి పంటలకు సాగునీరు అందెందుకు మార్గం సుగమనం కానుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో బొల్లారం,కొండూరు గ్రామ ఉపసర్పంచ్ లు శ్రీనివాసులు గౌడ్,వడ్డేమాన్ రాముడు ఆయా గ్రామాల నాయకులు గ్రామ పెద్దలు పెద్దకృష్ణరావు,మీనిగ శ్రీను,కృష్ణయ్య, మినిగా సత్తి, దొబ్బలి వెంకటయ్య,పీజీ పరుశురాముడు,మెంబర్ కూరుమయ్య,రెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.,

# పోలేపల్లిలో భూ వివాదం కొత్త మలుపు

**-పత్రాలతో ముందుకొచ్చిన ఆది వెంకటరమణ రెడ్డి**

**-"చట్టబద్ధమైన రికార్డులే ప్రమాణం"**

**-- ఆరోపణలను ఖండించిన వెంకటరమణ రెడ్డి**



**జడ్చర్ల, మార్చి 17, ప్రజా జ్యోతి**

జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ వివాదం తాజాగా మరింత ఉత్కంఠకు దారితీసింది. సర్వే నంబర్ 271లో ఉన్న 8 ఎకరాల 14 గుంటల భూమిపై హక్కుల వివాదం కొత్త మలుపు తిరుగుతూ, ఆది వెంకటరమణ రెడ్డి బహిరంగంగా ముందుకు రావడం ఈ అంశాన్ని మరింత చర్చనీయాంశంగా మార్చింది. తన పేరుపై ఉన్న భూమిని పూర్తిగా చట్టబద్ధమైన విధానంలో కొనుగోలు చేశానని, దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, ఇతర ఆధారాలు అన్నీ తన వద్ద సమగ్రంగా ఉన్నాయని ఆయన మీడియా ముందు స్పష్టం చేయడం విశేషం. ఈ ప్రకటనతో ఇప్పటివరకు ఒకపక్క మాత్రమే వినిపించిన వాదనలకు ప్రత్యామ్నాయ దృక్కోణం బయటకు రావడంతో, వివాదం యొక్క అసలు రూపం ఏంటి అనే ప్రశ్న మరింత బలంగా ఎదరైంది.

ఇదిలా ఉంటే, ఈ భూమిపై రైతు మల్లయ్య చేస్తున్న ఆరోపణలను వెంకటరమణ రెడ్డి పూర్తిగా ఖండించారు. చట్టపరంగా భూమి యాజమాన్యాన్ని నిర్ణయించేది అధికారిక పత్రాలేనని వెంకటరమణ వర్గం వాదిస్తోంది. "ఎవరికి రెవెన్యూ రికార్డుల్లో పేరు ఉంటే, వారే అసలు యజమానులు" అనే న్యాయపరమైన సూత్రాన్ని ప్రస్తావిస్తూ, భావోద్వేగాలు లేదా పాత సాగు చరిత్ర ఆధారంగా హక్కులు నిర్ధారించలేమని వారు పేర్కొంటున్నారు. ఈ వ్యాఖ్యలు వివాదాన్ని కేవలం వ్యక్తిగత ఘర్షణగా కాకుండా, చట్టపరమైన కోణంలో పరిశీలించాల్సిన అవసరాన్ని ముందుకు తెచ్చాయి. మరోవైపు, తనపై నకిలీ సర్టిఫికెట్లు ఉపయోగించారనే ఆరోపణలను కూడా వెంకటరమణ తీవ్రంగా ఖండించారు. చట్టబద్ధమైన విధానాల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో కొందరు వ్యక్తులు కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని, తన ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అవసరమైతే అన్ని పత్రాలను సంబంధిత అధికారుల ముందు ఉంచేందుకు సిద్ధంగా ఉన్నానని, విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ఆయన సవాల్ విసిరారు. అయితే, సరైన ఆధారాలు లేకుండానే పరస్పరం ఆరోపణలు చేసుకోవడం వల్ల అసలు సమస్య నుంచి దృష్టి మళ్లిపోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భూమి వంటి సున్నితమైన అంశాల్లో ప్రతి నిర్ణయం చట్టబద్ధమైన రికార్డులు, రెవెన్యూ నమోదు పత్రాలు, ప్రభుత్వ ధృవీకరణల ఆధారంగా మాత్రమే తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. లేదంటే ఇలాంటి వివాదాలు మరింత కాలం పాటు సాగి, సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు, స్థానిక ప్రజలు జిల్లా ఉన్నతాధికారులు, మండల రెవెన్యూ శాఖ తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత పత్రాలను సమగ్రంగా పరిశీలించి, పారదర్శక విచారణ జరపాలని కోరుతున్నారు. వివాదం చుట్టూ నెలకొన్న అనుమానాలకు తెరదించాలంటే అధికారుల పర్యవేక్షణలో నిష్పాక్షిక దర్యాప్తు తప్పనిసరిగా అవసరమని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తంగా పోలేపల్లి భూ వివాదం ఇప్పుడు కేవలం ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేసి తమకు న్యాయం చేయాలని వెంకటరమణారెడ్డి కోరారు.

# కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి రూ.18.25 కోట్ల నిధులు మంజూరు

## తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్ మార్చి 17 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 18.25 కోట్ల నిధులను మంజూరు చేసింది. పట్టణ అభివృద్ధికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ పట్టుదలతో కొల్లాపూర్ అభివృద్ధి ని అన్ని నియోజకవర్గాల కంటే కొల్లాపూర్ నియోజకవర్గం సుందరీకరణ మౌలిక వసతుల కల్పన బలోపేతం చేయాలన్న ఆంధ్రుల సంకల్పంతో ప్రజా అవసరాల దృష్ట్యా ఈ నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణంలోని అంబేద్కర్ గాంధీ, అల్లూరి సీతారామరాజు విగ్రహాల జంక్షన్ల అభివృద్ధికి రూ. 15లక్షలు,చుక్కాయిపల్లి మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ. 6.50 కోట్లు, కొల్లాపూర్ మినీ స్టేడియం అప్‌గ్రేడేషన్‌కు రూ. 5.50 కోట్లు, ఖాదర్ పాషా దర్గా అభివృద్ధికి రూ. 4.70 కోట్లు, ఆర్డీవో కార్యాలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 1.40 కోట్లు కేటాయిస్తూ పరిపాలపరమైయన అనుమతులు ఇచ్చింది. స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక కృషితో ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆమోదం పొందినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులు పూర్తయితే కొల్లాపూర్ పట్టణంలో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. జంక్షన్ల అభివృద్ధి మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ స్టేడియం అభివృద్ధి పనులతో కొల్లాపూర్ పట్టణం కొత్త రూపు సంతరించుకోనుంది.



# మోమినాపూర్‌లో గర్భిణీలకు ఘనంగా సీమంతం కార్యక్రమం

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి17:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం మోమినాపూర్ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గూళ్ల శ్రీదేవి రవికుమార్ తమ సొంత నిధులతో ఏర్పాటు చేసి గర్భిణీలకు ఆనందాన్ని పంచారు. తల్లి కావాలని ఆశపడే ప్రతి మహిళకు సీమంతం ఒక ప్రత్యేకమైన సంబరంగా భావిస్తారు. అయితే కొంతమంది మహిళలు కుటుంబ పరిస్థితుల కారణంగా ఆ ఆనందాన్ని పొందలేకపోతుంటారు. అలాంటి గర్భిణీల కోసం సర్పంచ్ గూళ్ల శ్రీదేవి రవికుమార్ ముందుకు వచ్చి వారికి సీమంతం నిర్వహించడం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా ప్రతి గర్భిణికి పండ్లు, బహుమతులు అందజేసి ప్రేమతో ఆశీర్వదించారు. అలాగే గ్రామానికి సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు చీరలు అందజేసి గౌరవించారు. పంచాయతీ సిబ్బందికి కూడా కొత్త బట్టలు అందజేశారు. మహిళల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలరాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మీనాక్షి, అంగన్వాడీ టీచర్లు గాయత్రి, కవిత, ఆశా వర్కర్లు ఆనందమ్మ, మాణిక్యమ్మ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. మోమినాపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం మహిళల పట్ల గౌరవాన్ని, మన సంప్రదాయాల గొప్పతనాన్ని గ్రామస్థులు తెలిపారు.



# నేడే తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు



**చిన్నంబావి, మార్చ్ 17 (ప్రజాజ్యోతి)**

ఉగాది పండుగను పురస్కరించుకుని చిన్నంబావి మండల కేంద్రంలో తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 8 గంటలకు తొలి మ్యాచ్ జరుగనుంది. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి స్థానానికి రూ. 30 వేలూ, రెండో స్థానానికి రూ. 15 వేలు. అందజేయనున్నారు. ప్రతి మ్యాచ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బెస్ట్ రైడర్, బెస్ట్ క్యాచర్ అవార్డులు ఇవ్వనున్నారు. టోర్నమెంట్ మొత్తం మీద 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్'ను కూడా ఎంపిక చేస్తారు. ఉగాది రోజున ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. జట్లు సమయానికి హాజరు కావాలని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులు సూచించారు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన జట్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం తగరం ఉగ్ర నరసింహ (7075422618), పరిమళ ప్రకాష్ (9052817433), జింకల రమేష్ (9010099268)లను సంప్రదించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

# గట్టు మండలంలో విద్యార్థుల కోసం క్విజ్ పోటీలు

**జ్ఞానవృద్ధి,పోటీ భావనకు ప్రోత్సాహం**



**గట్టు మార్చి 17(ప్రజా జ్యోతి):**

ఎల్ టి ఐ మైండ్ ట్రీ,శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టు మండలంలో కాంప్లెక్స్ స్థాయి విజేతలైన 6 పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సాధారణ జ్ఞానం పెంపొందించడంతో పాటు పోటీ భావనను అభివృద్ధి చేయడం,అంతర్లీన ప్రతిభను వెలికి తీయడం ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గట్టు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు,ఎం. పి. పి. ఎస్ చాగదోనా ప్రధానోపాధ్యాయులు అయ్యర్ స్వామి,తెలంగాణ ఆపరేషన్ మేనేజర్ కాశీనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాటాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు సాధారణ జ్ఞానం పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు,సర్పంచ్ డేవిడ్, ఉపసర్పంచ్ గోపాల్,పంచాయతీ కార్యదర్శి సురేష్,శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటార్ భాగ్యమాన్. ఏ,మెంటార్లుహన్మంతు,గంగయ్య,వినయ్,ప్రేమరాజు,శ్రీశైలం,రంగస్వామి పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఫలితాల్లో మొదటి బహుమతి ఎం. పి. పి. ఎస్ బల్గేరా(హరిజనవాడ),రెండవ బహుమతి ఎంపీయుపీస్ పెంచికలపాడు,మూడవ బహుమతి ఎం. పి. పి. ఎస్ వాయిలకుంట తండా పాఠశాలలకు దక్కాయి. విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానవృద్ధి,ఆత్మవిశ్వాసం పెంపొందడమే కాకుండా పాఠశాలల మధ్య స్నేహపూర్వక పోటీ వాతావరణం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.



# గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై నిఘా... కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## - ఫిర్యాదులపై తక్షణ చర్యలు
## -అదనపు కలెక్టర్ హరిప్రియ

**మహబూబ్‌నగర్, మార్చి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మధ్య ప్రాచ్య సంక్షోభం నేపథ్యంలో జిల్లాలో ఎల్‌పీజీ సిలిండర్ల నిరంతర సరఫరా, బ్లాక్ మార్కెట్ నియంత్రణ కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా గృహ వినియోగ సిలిండర్లను హోటళ్లు, టీ స్టాళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాల్లో అక్రమంగా వినియోగించడం, నిల్వ చేయడం వంటి అంశాలపై ఫిర్యాదులు స్వీకరించి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హోటళ్లు, టీ దుకాణాలు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వినియోగంపై ప్రజలు తమ ఫిర్యాదులు, సమస్యలను కంట్రోల్ రూమ్‌కు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌లో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్ దేవేందర్ రెడ్డి (ఫోన్: 9666052780), జిల్లా సివిల్ సప్లైస్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ (ఫోన్: 9912659005)లను సంప్రదించి ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. అందిన ఫిర్యాదులను తేదీ వారీగా నమోదు చేసి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమయానికి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హరిప్రియ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.



# మల్దకల్ మండలంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు-రైతులకు అవగాహన



**మల్దకల్ మార్చి 17(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండలంలో పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మార్చి 10, 2026 నుంచి ఏప్రిల్ 9,2026 వరకు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం (17-03-2026) మల్దకల్ మండలంలోని పావనపల్లి,ఎల్కూర్ గ్రామాల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించారు.పావనపల్లిలో ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రాజేశ్వరి రామాంజనేయులు ప్రారంభించారు.పాలవాయి పశువైద్యాధికారిణి డా.ఉష మాట్లాడుతూ,గాలికుంటు వ్యాధి సోకిన పశువుల నోటిలో,గిట్టల మధ్య పుండ్లు రావడం,నోటి నుండి లాలాజలం కారడం,మేత తినకపోవడం,జ్వరం రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.కొన్ని సందర్భాల్లో మరణాలు కూడా సంభవించే అవకాశం ఉన్నందున ముందస్తుగా టీకాలు వేయించడం ఎంతో అవసరమని రైతులకు సూచించారు.పావనపల్లిలో సర్పంచ్ ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 78 గోవులు మరియు 51 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించారు.సర్పంచ్ రాజేశ్వరి మాట్లాడుతూ, పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి వ్యాధుల నుండి రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పశుపోషకులు, పశువైద్య సిబ్బంది మధు,రాముడు,శాంతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం





**చిన్నంబావి, మార్చి 17 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ హోదాలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌గా నితిన్ కుమార్, డీఈఓగా హర్షవర్ధన్, ఎంఈఓగా రంజిత్ కుమార్, హెచ్‌ఎంగా సలోమి బాధ్యతలు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన సామిత్, కార్తీక్, నిషాంత్, రంషీన్, హేమ, విక్రమ్, రిషితేజ, వైష్ణవి, ఫెరోజ్, సమంత, ప్రవీణ్ కుమార్, హేమంత్, అభిరామ్, వర్షిత, రాకేష్, అభినేత్రి తదితరులు పాఠాలను స్పష్టంగా బోధించి ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమానికి శివశంకర్ జడ్జిగా వ్యవహరించారు. పోటీలలో సలోమి, లిఖితలు ప్రథమ బహుమతులు సాధించగా, సమంత ద్వితీయ బహుమతి, హేమ, రంషీన్ తృతీయ బహుమతులు పొందారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి పి.ఆర్. రాజేందర్ రావు విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల



భవిష్యత్తును సాధించాలని సూచించారు. కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్నా పట్టుదలతో చదవడం ద్వారా మాత్రమే జీవితంలో ముందుకు వెళ్లగలరని తెలిపారు. 'మీ భవిష్యత్తును మార్చేది విద్య మాత్రమే' అని విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనూష, మధు, ఏపీపీసీ చైర్మన్ రామకృష్ణమ్మ, శ్రీ విద్య, స్వీపర్ షహజాది, రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు ఖాజాభాను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

# మహిళా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు సన్మానం

**చిన్నంబావి, మార్చి 17 (ప్రజాజ్యోతి)**

వనపర్తి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ హాస్టళ్లలో పనిచేస్తున్న మహిళా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, మహిళా సిబ్బందిని మంగళవారం సన్మానించారు. జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాంజీ రావు కార్యక్రమానికి నాయకత్వం వహించారు.మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం నిర్వహించలేకపోయినందున, మాసిక సమావేశం సందర్భంగా అందరూ హాజరవుతారనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంజీ రావు స్వయంగా శాలువాలు అందించి సిబ్బందిని గౌరవించారు. అనంతరం భోజన విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు మహిళల పాత్రను ప్రశంసించారు. నేటి మహిళ గగనతలం నుంచి సముద్రయానం వరకు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. కుటుంబం, ఉద్యోగ బాధ్యతలను సమతుల్యంగా నిర్వహిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్వేతతో పాటు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రవిందర్ రెడ్డి, సత్యనారాయణ యాదవ్, సంతోష్, జయపాల్ రెడ్డి, బెనర్జీ, ఆంజనేయులు, రవితేజ, బి.సి.రాజు, చందన్, జ్యోతి, సుజాత, విద్య తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

## కాంగ్రెస్ హామీల అమలు కోరుతూ తహశీల్దార్‌కు వినతి పత్రం

**చిన్నంబావి, మార్చి 17 (ప్రజాజ్యోతి)**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు చిన్నంబావి తహశీల్దార్‌కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాములకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని, కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వికలాంగులకు రూ.6,000 పెన్షన్, మహిళలకు రూ.2,500 నిరుద్యోగులకు భృతి, ఆటో డ్రైవర్లు, కార్మికులకు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం అందించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని ఆరోపిస్తూ వెంటనే వాటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అనుకలి సంపత్ కుమార్, దాసరి నారాయణ, డి.ఎన్. రాము తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్వికల్ క్యాన్సర్‌కు చెక్...బాలికలకు ఉచిత హెచ్‌పివి టీకా

**జిల్లాలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు : డాక్టర్ కృష్ణ**

**మహబూబ్‌నగర్, మార్చి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

సర్వికల్ క్యాన్సర్ నివారణ లక్ష్యంగా జిల్లాలో 14 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఉచితంగా హెచ్ పి వి వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (పిపి యూనిట్)తో పాటు జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మార్చి 8 నుంచి ఈ కేంద్రాల్లో ప్రతిరోజూ టీకాలు వేస్తున్నట్లు వెల్లడించారు.తల్లిదండ్రులు తమ 14 సంవత్సరాలు నిండిన కుమార్తెలకు తప్పనిసరిగా హెచ్ పి వి టీకా వేయించాలని సూచించారు. ఈ టీకా భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించి ఆరోగ్యకరమైన జీవితం కోసం కీలకమని పేర్కొన్నారు.సర్వికల్ క్యాన్సర్ అనేది గర్భాశయ దిగువ భాగమైన సర్విక్స్‌లో ఏర్పడే క్యాన్సర్ అని, ఇది మహిళల్లో ప్రపంచవ్యాప్తంగా నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్ కాగా, భారతదేశంలో రెండో స్థానంలో ఉందని వివరించారు. అధిక ప్రమాదం కలిగిన హెచ్ పి వి వైరస్ దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్ వల్ల ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. హెచ్ పి వి టీకా సుమారు 95 శాతం వరకు రక్షణను అందిస్తుందని, టీకాతో నివారించగలిగే ఏకైక క్యాన్సర్ సర్వికల్ క్యాన్సర్ అని స్పష్టం చేశారు. 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాలు చేరని పాఠశాల బాలికలు, పాఠశాలకు వెళ్లని వారు, వలస బాలికలు అందరూ ఈ టీకాకు అర్హులని పేర్కొన్నారు. గార్డసిల్ -4 పేరుతో అందిస్తున్న ఈ టీకాను ఒకే డోస్‌గా 0.5 మి.లీ పరిమాణంలో ఎడమ పైచేయి భాగంలో ఇంజెక్షన్ రూపంలో ఇస్తారని తెలిపారు.భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిందని, మూడు నెలల ప్రత్యేక డ్రైవ్‌గా అమలు చేసి, తరువాత సాధారణ టీకా కార్యక్రమంలో భాగం చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు (సెలవులు మినహా) గుర్తించిన ఆరోగ్య కేంద్రాల్లో టీకా అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. టీకా నమోదు, నివేదికలు, సర్టిఫికేట్ల కోసం యు-విన్ ప్లాట్‌ఫామ్ వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# ధర్మనిధిపురస్కారం అందుకున్న వేదార్థం మధుసూదనశర్మ

**కొల్లాపూర్ మార్చి 17 ప్రజా జ్యోతి**

తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో తిరుకొవలూరు శ్రీలక్ష్మి గారి పేరిట ధర్మ నిది పురస్కారాన్ని కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన వేదార్థం మధుసూదన శర్మకు శనివారం ప్రధానం జేశారు. తెలుగు భాషా ఉపాధ్యాయునిగా, కవిగా, రచయితగా,విమర్శకుడిగా,పరిశోధకుడిగా,తెలుగు భారతి సంస్థ ప్రధాన కార్యదర్శిగా వారు చేస్తున్న సాహితీ కృషిని గుర్తించి తెలంగాణ సారస్వత పరిషత్ ఆవరణలోని దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ .రామ్ చందర్ రావు,పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, కార్యదర్శి డా.జె .చెన్నయ్య తదితరులు అందజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఎంతో గర్వంగా ఉందని, తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఆ దిశగా ముందుకు సాగుతాననీ మధుసూదన శర్మ అన్నారు తనను ఈ




పురస్కారానికి తనను ఎంపిక చేసిన పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పండుగల వేళ పోలీసుల కట్టుదిట్టమైన నిఘా

## - వన్‌టౌన్‌లో విస్తృత తనిఖీలు

**మహబూబ్‌నగర్, మార్చి 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, సబ్‌ఇన్స్పెక్టర్ సీనయ్యతో పాటు పోలీస్ సిబ్బంది కలిసి ముఖ్య ప్రాంతాల్లో కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ చౌరస్తా, మసీదులు, ట్యాంక్ బండ్ ప్రాంతం తదితర కీలక కూడళ్ల వద్ద డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై తనిఖీలు నిర్వహించారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ పండుగల నేపథ్యంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు. పండుగలను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తుందని తెలిపారు.



# రంజాన్ తోఫా బట్టల పంపిణీ చేసిన తహసిల్దార్

**నర్వ మార్చి 17 ప్రజా జ్యోతి**

నర్ మండల కేంద్రంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని నిరుపేదలైనటువంటి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా మండల తహశీల్దార్ మల్లారెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, నర్వ సర్పంచ్ హనుమంత్ రెడ్డి , వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి గారు,గారి చేతుల మీదుగా 'రంజాన్ తోఫా' బట్టల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మరియు మైనారిటీ సోదరులు, లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగిందిలి




## విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఓ ఆయుధం!

**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ : 17 మార్చ్ ప్రజా జ్యోతి**

విద్యార్థులకు పెన్నుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఓ ఆయుధమని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఇబ్రహీంపట్నం లోని శ్రీదత్త గ్రూప్‌అఫ్ ఇన్స్టిట్యూన్లో చదువుతున్న తాడూరు మండల పరిధిలోని పర్వతాయిపల్లి గ్రామానికి చెందిన సాంబ కవిత ల్యాప్ టాప్ అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకొని కుటుంబానికి మరియు నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో విశ్వబ్రహ్మణ మండల అధ్యక్షుడు మృతి





**కే టి దొడ్డి మార్చి 17(ప్రజా జ్యోతి):**

గద్వాల పట్టణం రాజీవ్ మార్గ్ లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కేటిదొడ్డి మండలం విశ్వబ్రహ్మణ మండలాధ్యక్షుడు,గంగన్ పల్లి వాసి,ఎంవీఎఫ్ మాజీ సమన్వయకర్త సదానందం చారి(44) మృతి చెందారు. మంగళవారం సాయంత్రం రాజీవ్ మార్గ్ లో బైక్ పై వెళ్తున్న సదానందంను ఓ బ్యాంక్ ముందు ఫ్లై ఓవర్ నుంచి పాతబస్టాండ్ వైపు వెళ్తున్న ఆటో ఢీ కొట్టింది.దీంతో బైక్ పై వెళ్తున్న సదానందం సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.మృతదేహాన్ని గద్వాల ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య,పిల్లలు ఉన్నారు.దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.బాలల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన ఎంవిఎఫ్ కార్యకర్త, ఎంవిఎఫ్ మండల కోఆర్డినేటర్ అయిన సదానందం విద్యార్థుల పక్షాన నిలబడి,ప్రతి బాలలు పాఠశాలకు వెళ్లేలా కృషి చేసిన గొప్ప వ్యక్తి అని మండల ప్రజలు పేర్కొన్నారు.సదానందం మృతి పట్ల కేటిదొడ్డి మాజీ ఎంపీపీ మనోరమ్మ,గంగన్ పల్లి సర్పంచ్ పైటాల నర్సింహులు,మండల నాయకులు,జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# బియ్యం పంపిణీ

**కొల్లాపూర్ మార్చి 17 ప్రజా జ్యోతి**

మాచినేనిపల్లి గ్రామానికి చెందిన గుండ్రాతి ప్రేమిలా గత వారం రోజుల కిందట గుండెపోటుతో మరణించారు వారి దిశదినకర్మలకు గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదెల సుధారాణి మంగళవారం రోజు బాధితుల కుటుంబానికి 50 కేజీల బియ్యం మాచినేనిపల్లి స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యుల ద్వారా పంపిణీ. బాధితుల కుటుంబ సభ్యులు గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి సుధారాణికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## కొత్తగా పాసు బుక్ లు వచ్చిన రైతులు రైతు భరోసాకై దరఖాస్తు చేసుకోవాలి

**కొల్లాపూర్ మార్చి 15 ప్రజాజ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ఐదు మండలాలు రైతులకు రైతు భరోసా అందని రైతులు కొత్తగా పాస్ బుక్ లు వచ్చిన రైతులు మండల వ్యవసాయ రైతు వేదిక ఆవరణలో వ్యవసాయ అధికారికి రైతులు అప్లికేషన్లు సమర్పించుకోవాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతు భరోసా పథకం యాసంగి 2025- 26 సంవత్సరం కింద కొత్త దరఖాస్తులు మరియు బ్యాంకు వివరాలు అప్డేట్ కోసం అవకాశం కల్పించింది. 28/2/2026 వరకు కొత్త పట్టా పాస్ బుక్కు వచ్చిన రైతులు మరియు ఇప్పటివరకు రైతు భరోసా పొందని రైతులకు హర్ధులైన రైతులు లేదా బ్యాంకు వివరాలు నమోదు చేసుకోని రైతులు వెంటనే మండల పరిధిలో ఉన్న రైతు వేదిక లోని వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఏఈఓ వద్ద దరఖాస్తులు సమర్పించుకోవాలని ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. కావలసిన పత్రాలు రైతు భరోసా అప్లికేషన్ ఫారం పట్టాదార్ పాస్ బుక్ పి.పి.బి కాపీ బ్యాంకు పాసుబుక్కు మొదటి పేజీ లేదా క్యాన్సిల్ చెక్ మొబైల్ నెంబర్ వీటిని మండల పరిధిలో ఉన్న రైతు వేదికలో వ్యవసాయ అధికారి ఏఈఓ కు సమర్పించుకోవాలి చివరి



తేదీ 25/ 3/2026 వరకు అప్లై చేసుకునే అవకాశాలు రైతులకు ఉంది అని రాష్ట్ర వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ సమాచారం మండలాలలో ఉన్న గ్రామాల రైతులు రైతు వేదికలలో సమర్పించుకోవాలని రైతులకు ప్రభుత్వ సమాచారం అందించినది రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిల విజ్ఞప్తి.

## ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

**నర్వ మార్చ్ 17 ప్రజా జ్యోతి**

ఆరు గ్యారంటీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో. మంగళవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దారు మల్లారెడ్డికి వినతి పత్రం సమర్పించారు, మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన మరియు ఆరు గ్యారంటీల అమలుపర్చడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందున నర్వ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు అజిత్ సింహ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడం లో అధికారులు సైతం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఆరు గ్యారంటీలు 420 హామీలను అమలు చేయాలని ఎన్నికల్లో ప్రజలకిచ్చిన అమలయ్యేలా చూడాలని నర్వ మండల బీజేపీ పార్టీ మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ నర్వ మండల అధ్యక్షులు అజిత్ సింహ రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ గారు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు డా వెంకటేశ్వర రావు గారు బీజేపీ ఆంజనేయులు గారు టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు నీరజ్ గారు మాజీ మండల అధ్యక్షుడు శ్రీధర్ శెట్టి గారు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాంపురం నరసింహ గారు, మండల బూత్ అధ్యక్షుల కో కన్వీనర్ సంజీవ్



గారు వావిల్ల వెంకటేశ్వర రెడ్డి గారు, చాకలి బొజ్జన్న గారు ,పల్లె రామ్ రెడ్డి గారు, మీసాల అశోక్ గౌడ్ సాలె బాలస్వామి గారు లంకల్ బూత్ అధ్యక్షులు అయ్యప్ప స్వామి గారు, నర్వ బూత్ అధ్యక్షులు కిష్టారెడ్డి గారు, బాల్ రెడ్డి గారు రాయికోడ్ బూత్ అధ్యక్షులు నరసింహ గారు అశోక్ యాదవ్ గారు నవీన్ గారు మరియు బీజేపీ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన ఓటరుకు అండగా నిలబడిన కౌన్సిలర్

**కొల్లాపూర్ మార్చి 17 ప్రజా జ్యోతి**

నిమ్స్ లో వెంటిలేషన్ మీద చికిత్స పొందుతున్న గోవుల కార్తీక్ కు ప్రభుత్వ పరంగా ఎల్.ఓ.సి.ని ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవుల కార్తీక్ ను మంగళవారం రోజు పరమశించిన స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప, బడుగు బలహీన వర్గాల కుటుంబంలో నిరుపేదగా ఉన్న గోవుల కార్తీక్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలినీ కొల్లాపూర్ మునిసిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గోవుల కార్తీక్ కు నిమ్స్.లో చికిత్స అందించిన ఎస్టిమేట్ కాపీని స్థానిక కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ తీసుకుని నేరుగా హైదరాబాదులో ఉన్న రవీంద్ర భారతిలోని మంత్రి జూపల్లి కృష్ణారావు గారి కార్యాలయంకి వెళ్లి బాధితుని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి అని వివరించారు. బాధితుని చికిత్స అందించిన ఎస్టిమేషన్ కాపీలను ఇవ్వగా దానిని ముఖ్యమంత్రి కార్యాలయంకి పంపిస్తాము అని అధికారు లు తెలిపారు, బాధితునికి రెండు రోజుల్లో ఎల్.ఓ.సి కాపీ



వస్తుంది అని స్థానిక కౌన్సిలర్ స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ వివరించారు. అంత వరకు గోవుల కార్తీక్ కు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స జరుగుతూనే ఉంటుంది అని వివరించారు. కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప మానవత్వం చాటుకున్నది ఓటు వేసిన ఓటరుకు అండగా నిలిచిన కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్.

## కృష్ణ మండలంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కృష్ణ (ప్రజా జ్యోతి)/మార్చు /17/2026**

కృష్ణ మండల రైతు వేదికలో ఈరోజు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు ఈ కార్యక్రమం జరిగింది. మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అధికారుల చేతుల మీదగా ఎంపీడీఓ, విజయలక్ష్మి సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వివాహ ఖర్చులను తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ మోనేష్ షేక్ సర్వరాజు, పల్లె సురేష్, అధికారులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల ఆందోళన

**ఇందిరా పార్క్ వద్ద ధర్నా -- అరెస్టులపై ఆగ్రహం**

**అక్రమ నిర్బంధాలు, అరెస్టులను ఖండించిన అక్తర్ పాషా**

**నేడు చిన్నంబావి మండల కేంద్రంలోని నిరసనలు**

**గ్రామ పంచాయతీ కార్మికులంతా పాల్గొనాలని పిలుపు**






**చిన్నంబావి మార్చి 17 (ప్రజా జ్యోతి)** ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాట పట్టారు. చాలీచాలని వేతనాలతో జీవితాలు నెట్టుకొస్తున్న తమకు ప్రతి నెల సమయానికి జీతాలు చెల్లించాలనే డిమాండ్‌తో మంగళవారం ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు దిగారు.మూడు నెలలకు ఒకసారి వేతనాలు చెల్లించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రీన్స్ ఛానల్ ద్వారా ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రతతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ధర్నా కొనసాగుతుండగా, పోలీసులు జోక్యం చేసుకుని కార్మికులను నిర్బంధించి అరెస్టు చేయడం జరిగింది. ఈ చర్యలను కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి.ఈ నేపథ్యంలో రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా, ప్రతి మండలంలో నిరసనలు, రాస్తారోకోలు నిర్వహించాలని గ్రామపంచాయతీ కార్మిక యూనియన్లు పిలుపునిచ్చాయి. గ్రామపంచాయతీ కార్మికులు అక్తర్ పాషా ప్రకటన తెలిపారు

## ధన్వాడ ఎమ్మార్వో కార్యాలయం ముందు బీజేపీ నాయకుల ధర్నా

**ధన్వాడ మార్చి 17(ప్రజా జ్యోతి )**

ధన్వాడ మండలంలో బీజేపీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై మంగళవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు మండల అధ్యక్షుడు శివరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోవర్ధన్ గౌడ్ పంది రామచంద్రయ్య మాకం సురేందర్ మల్లయ్య పాల్గొన్నారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు అర్హులైన పలువురు ప్రజలకు పథకాల లబ్ధి అందడం లేదని గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సమస్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఆరు గ్యారెంటీలను పారదర్శకంగా అమలు చేసి ప్రతి అర్హుడికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే మరింత పెద్ద స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎర్రప్ప విజయ్ కుమార్ కథలప్ప వెంకటేష్ గౌడ్ రాఘవేందర్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



